'ఎన్నికల' ఉల్లంఘనలపై సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

మేడ్చల్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో అక్రమాలు, ఉల్లంఘనలపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ కోరారు. పౌరులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎవరైనా డబ్బు పంపకాలు, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నించినా, నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసినా, లెక్కకు మించి డబ్బు ఖర్చు చేసినా, మతపరమైన ప్రసంగాలు చేసినా వాటి ఫోటోలు, వీడియోలు, ఆడియో రికార్డులతో ఈ యాప్ సహాయంతో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగినట్లయితే వంద నిమిషాలలోపే చర్యలు తీసుకుంటామన్నారు. సీ- విజిల్‌లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలూ సీ- విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిశీలిస్తుంటారని తెలిపారు.

బిల్డర్ మోసం చేశాడని.. పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 30: అపార్ట్‌మెంట్‌లోని నాలుగు ఫ్లాట్లను విక్రయిస్తామని డబ్బులు తీసుకుని, తమను మోసం చేసిన బిల్డర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు నారా యణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపూర్‌కు చెందిన ఖాజా మొయినుద్దీన్, ఇలాహన్ ఖారా దంపతులు. 2020లో నారాయణగూడలోని మదీనా మెన్షన్‌లో నాలుగు ఫ్లాట్లు కొనుగోలు చేసేందుకు బిల్లర్ షేక్ రియాజ్‌ను సంప్రదించి, ఆ ఫ్లాట్లకు సంబంధించిన రూ.2.40 కోట్లు చెల్లించారు. దీంతో రియాజ్ వారికి అగ్రిమెంట్ చేయగా.. కరోనా వల్ల నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ఆ ఫ్లాట్లను వారికి అప్పగించలేదు. ఈ విషయంపై బిల్డర్ రియాజ్‌ను పలుమార్లు ఖాజా మొయినుద్దీన్ అడగడంతో.. కాలయాపన చేశారే తప్ప ఫ్లాట్లు కేటాయించలేదు. 2022లో ఖాజా మొయినుద్దీన్ అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లగా.. అతడికి విక్రయించిన ఫ్లాట్లను ఇతరులకు అమ్మినట్టు గుర్తించి, బిల్డర్ రియాజ్‌ను నిలదీశాడు. తమ ఫ్లాట్లను ఇతరులకు విక్రయించిన బిల్డర్ రియాజ్‌పై చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా.. డాక్యుమెట్లను తీసుకుని రావాలని కోరుతూ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో.. రాధాకిషన్‌రావు బెయిల్‌పై వాదనలు పూర్తి

ఎలక్టోరల్ బాండ్ల కోసం వసూలు చేశారు

రెండో తేదీకి తీర్పును రిజర్వు చేసిన కోర్టు

నాంపల్లి కోర్టులు, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ) : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ అధికారి రాధాకిషన్‌రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని న్యాయవాది కోర్టుకు విన్నవించారు. మొదటి అదనపు జిల్లా కోర్టులో మంగళవారం బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఏసీపీ వెంకటగిరి సమక్షంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి దాఖలు చేసిన కౌంటర్‌పై నిందితుడి తరపు న్యాయవాది కోర్టుకు వాదనలు వినిపించారు. ఎలక్టోరల్ బాండ్ల కోసం అధికారుల ద్వారా వసూళ్లు చేశారని, బాధితులపై ఒత్తిడి పెంచారని అధికారులు కౌంటర్‌లో నమోదు చేశారు. బాండ్ల విషయం ప్రస్తుతం సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నదని పేర్కొన్నారు. అధిక వసూళ్లకు పాల్పనట్లు ఆధారాలను కోర్టుకు సమర్పించలేదన్నారు. పోలీసుల వాహనాల్లో రవాణా చేసిన డబ్బును ఎవరికి అందించారో కూడా అధికారులు స్పష్టంగా తెలపడంలేదన్నారు. ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావుతోపాటు భుజంగరావు, తిరుపతన్నల గురించి రిమాండ్ రిపోర్టులో తెలియజేసిన అంశాల్లో ప్రత్యేకంగా రాధాకిషన్‌రావు గురించి ప్రస్తావన లేదన్నారు. కస్టడీ సమయంలో అధికారులు సేకరించిన సమాచారాన్ని సైతం కోర్టుకు తెలపలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తెలుపుతున్నప్పటికీ వారి పేర్లను నమోదు చేయకపోవడం విచారకరమన్నారు. అధికారులపై అధికార పార్టీ ప్రభుత్వం కేసులను బనాయించారన్నారు. ఒకే కులానికి చెందిన అధికారులను కూడగట్టి, వారి ద్వారా డబ్బును సీజ్ చేసినట్టు సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించలేదన్నారు. బెయిల్ మంజూరు చేయరాదని పీపీ అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ కీలకదశలో ఉన్నదని, సాక్ష్యాధారాలను సేకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఇరు పక్షాల తరపున వాదనలను విన్న జడ్జి రమాకాంత్‌రావు రెండో తేదీకి తీర్పును రిజర్వు చేశారు.

వడదెబ్బతో ప్లాట్‌ఫారంపై వ్యక్తి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 30: కాచిగూడ రైల్వేస్టేషన్‌లో వడ దెబ్బతో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. దాదాపు (50) ఏండ్లు ఉన్న ఓ వ్యక్తి కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం- 5లో వడదెబ్బతో మంగళవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఆ మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు ఆకుపచ్చ రంగు ఫూల్ చొక్కా, నీలిరంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, ఎత్తు 5.5 అడుగులు ఉంటాడని పేర్కొన్నారు. కాచిగూడ రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మనీలాండరింగ్ కేసు అని.. రూ.47 లక్షలు స్వాహా

సిటీబ్యూరో, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): ఫెడెక్స్ కొరియర్ ముంబై నుంచి మాట్లాడుతున్నాం.. ముంబై నుంచి ఇరాన్ వెళ్తున్న మీ పార్సిల్‌ను కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు.. అందులో నిషేధిత వస్తువులు ఉన్నాయి.. ఈ విషయంపై మీకు పోలీసులు ఫోన్ చేస్తారంటూ 47 ఏండ్ల వ్యాపారికి సైబర్‌నేరగాళ్లు కాల్ చేశారు. స్కైప్ ఐడీ ఇస్తే మీకు వీడియో కాల్ చేసి.. అన్ని వివరాలు తీసుకుంటారంటూ బాధితుడి వద్ద నుంచి ఐడీ తీసుకున్నారు. కొద్ది సేపట్లోనే సైబర్ నేరగాళ్లు పోలీసు దుస్తుల్లో ఫోన్‌చేసి, మీ పాన్ కార్డు, ఆధార్ నంబర్, ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్ చూపించాలని కోరారు. మేం మీతో మాట్లాడుతున్న విషయాన్ని ఇంట్లో ఎవరితోనూ చెప్పవద్దని షరతు విధించారు. స్క్రీన్ షేరింగ్ చేసి, బాధితుడు తలతిప్పు కోకుండా పరిశీలిస్తూ, ఇది చాలా సీరియస్ కేసు.. మనీలాండరింగ్ జరిగిందంటూ హెచ్చరించారు. మీ బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బంతా మేం చెప్పిన ఖాతాల్లో బదిలీ చేయండి, ఆరు నెలల స్టేట్‌మెంట్‌లో ఎవరి నుంచి ఎంత డబ్బు వచ్చిందనే విషయాన్ని తెలుసుకుంటామంటూ చెప్పారు. ఈ క్రమంలోనే వాళ్ల మాటలు నమ్మిన బాధితుడు.. తన బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.46,78,889 నగదును సైబర్‌నేరగాళ్లు సూచించిన ఖాతాల్లోకి బదిలీ చేశాడు. డబ్బులు బదిలీ చేసిన వెంటనే సైబర్‌నేరగాళ్లు ఫోన్ కట్ చేశారు. ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు.. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేట్టారు.

మసాజ్ ముసుగులో దారుణం..

వ్యక్తిని నిర్బంధించి నగ్నంగా వీడియోలు

డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరు మహిళలు

సనత్‌నగర్ పీఎస్‌లో కేసు నమోదు..

అమీర్‌పేట, ఏప్రిల్ 30 : మహిళలతో మసాజ్ చేయించుకునేందుకు చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. మసాజ్ థెరపిస్ట్‌ల ముసుగులో ఇద్దరు మహిళలు, ఓ వ్యక్తిని ఇంట్లో నిర్బంధించి, ఆ వ్యక్తి బట్టలూడదీసి నగ్న వీడియోలు చిత్రీకరించారు. డబ్బులు ఇవ్వకపోతే ఈ వీడియోలను వైరల్ చేస్తామంటూ బెదిరించడంతో బాధితుడు సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. ఇన్‌స్పెక్టర్ పురేందర్ రెడ్డి కథనం ప్రకారం.. సనత్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఆ వ్యక్తికి తారసపడిన ఓ మహిళ.. తనను తాను థెరపిస్ట్‌గా పరిచయం చేసుకుంది. మసాజ్ చేసుకోవడం ద్వారా ఆరోగ్యంలో మార్పు కనిపిస్తుందని నమ్మబలకడమే కాకుండా.. భరత్‌నగర్‌లోని మరో థెరపిస్ట్‌గా చెబుతూ మరో మహిళ ఫోన్ నంబర్ కూడా ఇచ్చింది. ఆ వ్యక్తి భరత్‌నగర్‌లోని మహిళ చెప్పిన అడ్రస్‌కు వెళ్లి చూడగా.. అక్కడి ఇంటి పరిసరాలు కొంత అనుమానాస్పదంగా తోచడంతో వెంటనే బయటకు వచ్చేందుకు ప్రయత్నించాడు. ఇంతలో ఆ ఇద్దరు మహిళలు అమాంతంగా బాధితుడిని బయటకు వెళ్లకుండా చేసి.. గదిలో నిర్బంధించారు. అతడి బట్టలు ఊడదీసి, నగ్నంగా చేసి కొన్ని వీడియోలు చిత్రీకరించారు. డబ్బులు చెల్లించకపోతే ఆ వీడియోలు వైరల్ చేస్తామంటూ బ్లాక్ మెయిల్ చేయడంతో వారు అడిగిన రూ. 20 వేలు తన ఫోన్ ద్వారా చెల్లించాడు. అరగంట తరువాత మళ్లీ ఫోన్ చేసి.. రూ.30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎయిర్‌పోర్టులో చిరుత.. కొనసాగుతున్న వేట

సిటీబ్యూరో : శంషాబాద్ ఎయిర్‌పోర్టు కంపౌండ్‌లోకి చొరబడిన చిరుతపులి కోసం గాలింపు కొనసాగుతూనే ఉన్నది. మంగళవారం తెల్లవారుజామున మరోసారి ఎయిర్‌పోర్టు రన్‌వే ప్రాంతంలో చిరుత సంచరిస్తున్నట్లుగా ఎయిర్‌పోర్టు అధికారులు గుర్తించారు. అయితే, ఎయిర్‌పోర్టు సమీపంలో చిరుత ట్రేస్ కాకపోవడంతో సమీప ప్రాంతాల్లో మరిన్ని బోన్లను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. రైతులు అప్రమత్తంగా ఉంటూ.. చిరుత కనిపిస్తే ఫారెస్ట్ అధికారులకు సమాచారమివ్వాలని కోరారు.

నకిలీ ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ల తయారీ

విక్రయిస్తున్న ముఠా అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): నకిలీ ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను తయారు చేసి, విక్రయిస్తున్న ముఠాను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ రష్మి పెరుమాళ్ కథనం ప్రకారం.. గోషామహాల్ హిందీనగర్‌కు చెందిన సురేశ్ కుమార్‌గుప్తా క్యాటిల్ ఫీడ్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఆటో డ్రైవర్ అయిన లాల బాబూయాదవ్ అలియాస్ బంటీ నకిలీ ఆక్సిటోసిన్ ఇంజెన్లను తయారు చేస్తున్నాడు. నాంపల్లి ప్రభుత్వ దవాఖానలో స్వీపర్‌గా పనిచేసే అబ్దుల్ హాజీ దవాఖాలోంచి ఈ ఇంజెక్షన్ తయారీకి కావాల్సిన ఫెనోలాప్ ఐపీ (కార్బాలిక్ యాసిడ్ క్రిస్టల్), ఎక్టిక్ యాసిడ్ బాటిళ్లను తెచ్చి బాబూయాదవ్‌కు ఇస్తున్నాడు. అదేవిధంగా.. దవాఖానలో ఉండే మందులను కూడా తెచ్చి బాబుయాదవ్‌కు ఇవ్వడంతో.. అతడు నకిలీ ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను తయారు చేస్తున్నాడు. తయారు చేసిన నకిలీ ఇంజెక్షన్లను సురేశ్ కుమార్ గుప్తా తన దుకాణం ద్వారా విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 100 ఇంజెక్షన్ బాటిళ్లు, నకిలీ ఇంజెక్షన్ల తయారీకి వాడుతున్న ముడిసరకులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

'ట్విట్టర్' ఫేక్ అకౌంట్లు

విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులపై ఎదురుదాడి

40కి పైగా ఫేక్ అకౌంట్లు గుర్తింపు

సిటీబ్యూరో, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): సోషల్ మీడియా వేదికగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) సంస్థ తప్పులపై తప్పులు చేస్తోంది. విద్యుత్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాల్సిన సంస్థ ఎదురుదాడే లక్ష్యంగా అన్నట్లుగా వ్యవహరిస్తోంది. అందుకు నిదర్శనం.. ట్విట్టర్ వేదికగా పదుల సంఖ్యలో ఫేక్ అకౌంట్లను సృష్టించి, ఫిర్యాదు చేసిన వారి పట్ల దురుసుగా వ్యవహరిస్తుండటమే. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కోతలు పెరిగిపోతున్నాయి.. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికైన ట్విట్టర్ (ఎక్స్)లో విద్యుత్ వినియోగదారులు పోస్టు చేస్తే.. దానికి సరైన సమాధానమిచ్చి, సమస్యను పరిష్కరించాల్సిన టీఎస్ఎస్‌పీడీసీఎల్ తన అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా ఫిర్యాదు దారులను నకిలీ నెటిజన్లు అంటూ ఆరోపిస్తోంది. అంతేకాకుండా.. విద్యుత్ సరఫరా అంతరాయానికి అంతర్గత సమస్యలను కారణంగా చూపడం ద్వారా సంస్థ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటోంది. @TSSPDCL Corporationను ట్యాగ్ చేసిన ప్రతి ఫిర్యాదుపై ఎదురుదాడి చేసేలా చాట్ బోట్‌ను ఏర్పాటు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

40కి పైగా ట్విట్టర్‌లో ఫేక్ అకౌంట్లు

నిజమైన ఫిర్యాదుదారులను నకిలీ నెటిజన్లు అని ఆరోపించిన టీఎస్ఎస్‌పీడీసీఎల్ సంస్థ ప్రత్యేకంగా ఒక పీఆర్ ఏజెన్సీని నియమించుకొని, ఫిర్యాదుదారుల ఆగ్రహం నుంచి రక్షించుకోవడానికి పదుల సంఖ్యలో ట్విట్టర్‌లో నకిలీ ఖాతాలను సృష్టించినట్లు కనిపిస్తోంది. ఏప్రిల్‌లోనే సృష్టించిన ఈ ఖాతాలన్ని టీఎస్ఎస్‌పీడీసీఎల్‌ను అనుసరిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ నకిలీ ఖాతాలు ట్విట్టర్ 40 వరకు ఉన్నట్లు సమాచారం. కొత్తగా సృష్టించిన నకిలీ ఖాతాలు నిజమైన ఫిర్యాదులను పోస్ట్ చేసే వినియోగదారుల పట్ల దురుసుగా పోస్టులు చేయడంతో పాటు వారిని దుర్భాషలాడుతున్నారు. నకిలీ ఖాతాల్లో వివరాలు చాలా పరిమితంగా పెట్టి, విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేసే వారినే లక్ష్యంగా చేసుకొని ఎదురు దాడి చేసేలా వాటిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఇలాంటి చీప్ ట్రిక్స్ మానేసి, రాష్ట్ర వ్యాప్తంగా అంతరాయం లేని విద్యుత్ సరఫరాపై దృష్టి పెట్టాలని నెటిజన్లు కోరుతున్నారు.

కూతురుపై అఘాయిత్యం.. జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రి.. తన మైనర్ కూతురిపై లైంగికదాడికి పాల్పడి, గర్భవతిని చేశాడు. నిందితుడైన తండ్రి పస్తం రాములు(43)కు జీవితకాల జైలు శిక్ష (సహజ మరణం వరకు), 82వేల జరిమానా విధిస్తూ, బాధితురాలికి రూ.15 లక్షల నష్టపరిహరం అందించాలని రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి పద్మావతి తీర్పునిచ్చారు. ప్రత్యేక పీపీ.. సునీత బర్ల కథనం ప్రకారం.. మీర్‌పేట లెనిన్‌నగర్ చెందిన నిందితుడు రాములు తన పెద్దకూతురిపై కన్నేశాడు. బాలికకు మత్తుమందు కలిపిన పాలు ఇచ్చి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక అనారోగ్యం పాలవడంతో బాలిక తల్లి వైద్యుల వద్దకు తీసుకువెళ్లగా.. పరీక్షించిన వైద్యులు గర్భవతి అని చెప్పారు. బాధితురాలు తన తల్లితో కలిసి మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి, నిందితుడు రాములును అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

ఘనంగా యనమల రియల్ స్టార్ అవార్డుల ప్రదానం

సిటీబ్యూరో, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): ఈ తరం యువతకు రియల్ ఎస్టేట్ మంచి భవిష్యత్‌గా మారిందని, ఈ రంగంలో ఎన్నో స్ఫూర్తిదాయక వ్యక్తిత్వాలను చూడొచ్చని ప్రముఖ సినీతార, బిగ్‌బాస్ ఫేం ఆశ్వినీ తెలిపారు. ప్రముఖ రియల్ సంస్థ 'యనమల డెవలపర్స్' ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో జరిగిన యనమల రియల్ స్టార్ అవార్డ్స్ కార్యక్రమంలో సినీతార ఆశ్వినీ పాల్గొని, రియల్ ఎస్టేట్ రంగంలో అద్భుతంగా రాణించిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ గంప నాగేశ్వర్‌రావు, రియల్ ఎస్టేట్ కోచ్- ట్రైనర్ సింగిరెడ్డి నిరంజన్ పాల్గొని, రియల్ ఎస్టేట్ ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యనమల డెవలపర్స్ సీఎండీ యనమల రాజు సేవలను కొనియాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 26/5 చార్‌ధాం, 11/6 నేపాల్ ముక్తినాథ్, 7/7 నవాదేవి అమరనాథ్, 10/7 వైష్ణవి అమరనాథ్ @ 9908844377 NT-311998

PLOT FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★HMDA /RERA Approved plots, Bangalore HW, Near Kothur, Gated Comn Devp, Spot Reg. Bank Loans Available, 167 Sq.yrd onwards, Rs. 17,999/- Sq.yrd. contact : 9347534046 NT-339494

HOUSE FOR SALE

★G+1 Independent House 110 Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640. NT-311894

TO-LET

★For Rent Next to Chikkadpally Metro available 2000 ft i spread on G+2 floors with Terrace access. deal for any. Investor/ enreprenuer 2start backpack hostel for girls 48 capacity in bunk beds. charging between 3 to 4k per month. 9948350002 NT-328339

COMMERCIAL FOR SALE

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men/Women Rest rooms. Most Suitable for BPO. Chance Deal. Rs.5,299/ Sft. clr Title. no dedicated parking. 9948350002 NT-328338

WANTED

jobs Apply Now!

★Drivers, Ayahs, Sisters, DMOs, Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473 NT-311893

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్స్ ASO, Qly: 10th-డిగ్రీ 8 గం॥లు జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గం॥లు జీతం: 30 వేలు, హౌస్ కీపింగ్ 12 వేలు -15వేలు All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-311995

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★CIVIL Site Engineer with Experience 5 Years Job Location: Chandanagar, Contact: +91 9912990546 NT-328215

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899 NT-311845-All

అర్జెంటుగా కావలెను

★RTC లో పనిచేయుటకు ITI Motor, Diesel Machanics, Electricians and సెక్యూరిటీ గార్డ్స్ కావలెను (వసతి సౌకర్యం కలదు) Ph: 040-66366664, 9246663777, 9392663777. NT-311994

CHANGE OF NAME

★I, ARSID GURUDEEP KUMAR S/o. ARSID LAXMAN RAO R/o H.No: 10-67, JAI SURYA PATNAM COLONY, NADERGUL, BALAPUR, RANGA REDDY DISTRICT, T.S-501510. I HAVE CHANGE MY NAME FROM A GURUDEEP TO ARSID GURUDEEP KUMAR S/o. ARSID LAXMAN RAO FOR ALL PURPOSES. NT-340436

★I, NANDINI GEEBU alias G NANDINI alias NANDINI D/o VUYYALA MADHU SUDHAN NAIDU R/o Flat No 413 Jewel Crown Shiridi Sai Nagar Manikonda Puppalaguda Rajendra Nagr K.V.Rangareddy Telangana 500089 got divorce from my EX-Husband G SREEKANTH Vide Court Decree No. O.P.No. 567 of 2012 dated 29/10/2012 Further changed my name and shall be hereafter known as NANDINI NAIDU for all future purposes. NT-311999

★I, Geddada Madhavi W/o Geddada Gopala Krishna R/o Sri Sai Chaitra Nilayam Flat No-204 Renuka Yellama Colony, Bachupally Medchalmalkajgiri, TS Have Changed My Name As "Bonthu Madhavi D/o Bonthu Ramu" For all records. NT-339498

CHANGE OF NAME

★I, KATKURI PRAKASH GOUD, S/o. KATKURI SWAMY, R/o H.No. 12-1-276, Lalapet Secunderabad 500017. TS, Changed My name from KATUKURI PRAKASH RAO to KATKURI PRAKASH GOUD So NT-328133

★I, SHAREEFUNNISA BEGUM AND SYED SHAREEFUNNISA BEGUM (Old Names) W/o. MOMIN KHALEEL BASHA, aged about 41 years, Occupation: Housewife, Permanent Resident of Plot No.50, H.No. 7-1-414/47, Flat No.102, Ramvenplaza, Srinivasa Colony East, Ameerpet, Hyderabad-500038, Telangana State, shall henceforth be known as SHAREEFUNNISA BEGUM MOMIN (NEW NAME) for the purpose of Passport Name change, and etc. NT-841

LOST

★I, K.V.Ramana Murthy S/o. Late Rama Rao R/o. Flat. No. 402, Classic Enclave, Gandhi Nagar, Hyderabad-80, T.S Have Lost Sale Deed Doc. No. 1484/2016, SRO Shankarpally, In the name of my Daughter Kotamarthy Suneetha. While Painting my home If Found Call: 6281020723 NT-97249

★I, Noothi Sadhana, D/o Subrahmanyam Noothi & Rajyalakshmi Noothi R/o D.No: 76-14-164, Priyadarshani colony, BhavaniPuram, Vijayawada. I lost my passport on 26th April 2024 while travelling from nagole to kothapet, Hyd on bike. My passport number is J7863939. My present Add: plot no: 59, G/F, Sai ram hills, Road no 3, Rajyalakshmi colony, Nagole, Hyderabad-500068 for 4 years. If anyone find my passport plz contact- 7660803392 NT-327811

★I, Panyala Shirisha W/o Venkateshwar Reddy Panyala R/o H.No 1-8-726/19, Flat 402 Veeras Abode, Achaiah Nagar Nallakunta Hyderabad TS-500044. has lost my Original Passport Bearing no. V7387946 missing in Nallakunta If Found Pls Contact: 9848483639 NT-97246

★I, RAMESH BABU BYRAPANENI S/o B. VENKATESHWAR RAO, R/o- H.No. 6-3-251/A/2 To 6, Balapura Basthi, Erramanzil Colony, Hyde-34, T.S . I lost my Original Registered Sale Deed Document No. 2403/89 (1193/89), Dated On 27-05-1989, while Travelling from Rajendra nagar To Banjara hills If any body found pl. cont. 8977313097 NT-327810

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
బిర్లాభవన్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

సాల్వో ఇండస్ట్రీస్‌లో భారీ పేలుడు

కార్మికుడి మృతి.. కేసు నమోదు చేసిన పోలీసులు

కీసర, ఏప్రిల్ 30: సాల్వో ఎక్స్‌ప్లోజివ్ కెమికల్ ఇండస్ట్రీస్‌లో కెమికల్ రియాక్టర్ పేలి ఓ వ్యక్తి మృతి చెందాడు. సోమవారం జరిగిన ఈ ఘటన మంగళవారం వెలుగుచూసింది. కీసర పోలీసుల కథనం ప్రకారం.. కీసర మండలం అంకిరెడ్డిపల్లిలోని సాల్వో ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో గత కొద్ది కాలంగా బీహార్‌కు చెందిన సోను కుమార్ (23) పని చేస్తున్నాడు. రోజువారీ మాదిరిగానే సోమవారం కూడా